# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 143 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 13 జులై 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 143 13-07-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




రేపు భూమికి తిరిగి రానున్న శుక్లా సహా వ్యోమగాములు

2 లో..



## ఈనెల 15, 16వ తేదీల్లో
# సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

**ఢిల్లీలో సీఎం చంద్రబాబు రెండ్రోజుల పర్యటన**

**కేంద్రమంత్రులతో భేటీలు**

**రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై చర్చ**

**ఈ నెల 17న రాష్ట్రానికి తిరిగి రాక**

అమరావతి జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్విని వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు,

- తరువాయి 2లో..

## ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి
# పది కారణాలు..



న్యూఢిల్లీ జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎయిర్ ఇండియా విమానం అహ్మదాబాద్‌లో బిజె మెడికల్ కాలేజీ భవనంపై కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మెడికల్ విద్యార్థులతోపాటు, విమాన ప్రయాణీకులు రెండు వందల మందికిపైగా మృతి చెందారు. విమానం కూలిపోవడానికి గల కారణాలను పది కీలకాంశాలను దర్యాప్తు నివేదిక హైలెట్ చేసింది. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) 15 పేజీల ప్రాథమిక నివేదికను శనివారం విడుదల చేసింది.

- భారత కాలమానం ప్రకారం 13:38:42 నిమిషాలకు విమానం 180 నాట్స్ (గాలి వేగాన్ని సూచిస్తుంది) ఐఎఎస్ (ఇండికేటెడ్ ఎయిర్ స్పీడ్)కి చేరుకుంది. వెంటనే విమానం రెండు ఇంజన్ల ఇంధన కటాఫ్ స్విచ్‌లు 'రన్ నుండి కటాఫ్'కి మారాయి. అంటే రెండు ఇంజన్లకు ఇంధనం కట్ అయింది.
- మళ్లీ రెండు ఇంజన్లు కొన్ని సెకన్లలోనే ఫ్యూయల్ కటాఫ్ నుంచి రన్‌లోకి వచ్చాయి. ఇంధనం ఆగిపోకుండా.. మళ్లీ తిరిగి ఇంజన్లు ఇంధనంతో యాక్టివేట్ అయ్యాయి. రెండు ఇంజన్లు యాక్టివేట్ అయిన తర్వాత ఇజిటి ( ఎగ్జాస్ట్ గ్యాస్ ఉష్ణోగ్రత : ప్రతి ఇంజన్‌నకు ఇంజన్ యొక్క టర్బైన్ విభాగం నుండి నిష్క్రమించే వేడి వాయువుల ఉష్ణోగ్రతన సూచిస్తుంది) రెండు ఇంజిన్ల ఇజిటిలు పెరిగాయి.
- కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్ : ఒక పైలట్ మీరు ఎందుకు ఆపేశారు? అని అడిగారు. దానికి స్పందనగా.. మరో పైలట్ 'నేను అలా చేయలేదు' అని అన్నారు. ఇద్దరు పైలట్ల మధ్య జరిగిన సంభాషణ రికార్డయింది. ఇద్దరి పైలట్ల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా లేదని కాక్‌పిట్ వాయిస్ రికార్డు తెలియజేసింది.
- ఇంజన్ల వేగం తగ్గింది. ఇంజిన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్లైట్ రికార్డర్

- తరువాయి 2లో..



## అప్పుడే ఓ నిర్ణయానికి
# రావొద్దు..

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**

న్యూఢిల్లీ జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగెంట్ బ్యూరో' ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై అప్పుడే ఓ నిర్ణయానికి రావొద్దు అంటూ

- తరువాయి 2లో..

## 23 మంది మావోయిస్టులు
# లొంగుబాటు..

**సుక్మాలో నయా పోలీసు చరిత్ర**



అల్లూరిజిల్లా చింతూరు జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఛత్తీస్‌గఢ్ సుక్మాలో తమ తలకు రూ. 1.18 కోట్ల నజరానా కలిగిన 23 మంది మావోయిస్టులు లొంగిపోయారు . వీరిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టులూ ఉన్నారు. మరీ ముఖ్యంగా దండకారణ్యంలో సంచలనాత్మక మావోయిస్టు మాడవీ హిడ్మా పీఎల్ ఆధీనంలోని పీఎల్ జీఏ బెటాలియన్‌లో చురుకుగా పని చేసిన ఎనిమిది మంది హార్డ్‌కోర్ మావోయిస్టులు ఉన్నారు. వీరి ఒకరు డీవీసీ సభ్యులు, ఆరుగురు పీపీసీ సభ్యులు, నలుగురు ఏరియా కమిటీ సభ్యులు, 12 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన 23 మంది మావోయిస్టుల్లో 9 మంది మహిళలు కాగా, మూడు మావోయిస్టు ప్రేమ జంటలు కూడా ఉన్నాయి. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టిన ఛత్తీస్ గఢ్ నక్సలైట్ లొంగుబాటు పునరావాస విధానం, నియాద్ నెల్లా నార్ పథకాన్ని అమలు చేయటమే కాదు, అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడంతో పోలీసుల ప్రభావం పెరుగుతోంది. ఈ స్థితిలో మావోయిస్టుల లొంగుబాటు


- తరువాయి 2లో..

# సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

**లిక్కర్ స్కామ్ కేసులో నేడు విచారణకు హాజరుకావాల్సిన విజయసాయి**

**ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయంటూ సిట్ కు సమాచారం పంపిన వైనం**

అమరావతి జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానన్న విజయసాయి ఏపీ లిక్కర్ స్కామ్ కేసు విచారణకు మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి డుమ్మా కొట్టారు. ఈ ఉదయం 10 గంటలకు సిట్ ముందు విచారణకు విజయసాయి హాజరుకావాల్సి ఉంది. అయితే, ఈరోజు విచారణకు తాను హాజరుకాలేనని సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. తనకు ముందుగా

- తరువాయి 2లో..

# 20 మందిని కస్టడీలోకి...

**వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్**

- **రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశ పాలన సాగుతోందన్న జగన్**
- **చట్ట ప్రకారం నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని వ్యాఖ్య**
- **సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారని మండిపాటు**

అమరావతి జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని నులిమేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామికమైన ప్రాథమిక హక్కులకు భంగం



కలుగుతోందని అన్నారు. చంద్రబాబు నిరంకుశ పాలనలో ప్రజల హక్కులు అణచివేయబడుతున్నాయని

- తరువాయి 2లో..

## ఏపీలో 5 నగరాలకు కేంద్రం
# 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు...

**విశాఖకు 'మినిస్టీరియల్' అవార్డు**

**ఈ ఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు ప్రకటించిన కేంద్రం**

**విశాఖ, గుంటూరు, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి నగరాలకు అవార్డులు**


**పరిశుభ్రత అంశంలో అవార్డులు**

అమరావతి జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలోని 5 నగరాలు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ ఏడాది 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రి నగరాలు పరిశుభ్రత విషయంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డులకు ఎంపికయ్యాయి. ఇందులో విశాఖ నగరానికి' స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్' అవార్డు దక్కగా... విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు 'స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్' కేటగిరీలో ఎంపికయ్యాయి. రాజమండ్రి నగరం రాష్ట్రస్థాయి మినిస్టీరియల్ అవార్డుకు ఎంపికైంది. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా నిర్వహించే ఈ సర్వేలో పట్టణాల్లోని పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, పౌరుల సహకారం, స్థిరమైన పరిష్కారాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. విశాఖపట్నం




- తరువాయి 2లో..



## కానిస్టేబుల్ రాత పరీక్షా
# ఫలితాలు విడుదల

**ఎపిఎస్ఎల్పిఆర్బి ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా**

విజయవాడ జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పోలీసు కానిస్టేబుల్స్ నియామకాల కోసం రాత పరీక్షలో 33,921 మంది ఎంపికైనట్లు పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు రాజీవ్ కుమార్ మీనా తెలిపారు. గత నెల 1వ తేదీన నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 37,600 మంది హాజరవగా, వీరిలో పురుషులు 32,364 మంది, మహిళలు 5,236 మంది ఉండగా, ఎంపికైన వారిలో పురుషులు

- తరువాయి 2లో..

# పదో తరగతి ప్రశ్నాపత్రం మారిందోచ్

అమరావతి జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి పదోతరగతి పబ్లిక్ పరీక్షల ప్రశ్నపత్రంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపట్టింది. విద్యార్థుల్లోని సృజనాత్మకత పరిశీలించేలా ప్రశ్నాపత్రంలో మార్పులు చేయాలని భావిస్తున్నారు. గత కొన్నేళ్లుగా పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో సీబీఎస్ఈ బోర్డుతో పోల్చితే రాష్ట్ర బోర్డుల్లో ఉత్తీర్ణత తక్కువగా నమోదు అవుతోంది. దీనిపై ఇటీవల కేంద్ర విద్యాశాఖ ఆయా రాష్ట్రాలకు పలు సూచనలు చేసింది. పదో తరగతి ఫలితాల్లో గణనీయంగా ఫెయిలౌతున్న వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉన్నట్లు కేంద్ర విద్యాశాఖ గుర్తించింది. ప్రశ్నపత్రాలను సైతం పరిశీలించిన కేంద్రం వీటిల్లో సారుప్యత ఉండాలని సూచించింది. ఈ మేరకు ప్రశ్నపత్రాల్లో చేయాల్సిన మార్పులపై రాష్ట్రానికి వివరాలు అందించింది.





**ఏయే మార్పులు ఉంటాయంటే..**

పదో తరగతి భాషేతర సబ్జెక్టుల్లో ఆబ్జెక్టివ్ తరహా ప్రశ్నల్లో విద్యార్థులను ఆరు రకాలుగా పరీక్షించనున్నారు. పరిజ్ఞానం, అవగాహన, విశ్లేషణ, సృజనాత్మకత, అప్లికేషన్, ఎవాల్యూయేషన్‌ను పరిశీలించేలా ప్రశ్నలు ఇస్తారు. అలాగే ప్రశ్నల్లో దీర్ఘ, చిన్న, చాలా చిన్న సమాధానం రాసేలా మార్పు చేయనున్నారు. వీటికి ఎంత వెయిటేజీ ఇవ్వాలనే దానిపై విద్యాశాఖ నిర్ణయం తీసుకోనుంది.భాష సబ్జెక్టులకు మాత్రం.. భాషా అంశాలపై పరిజ్ఞానం, గ్రహణశక్తి, వ్యక్తీకరణ, ప్రశంసల విభాగాలుగా ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఉంటాయి. ఇందులో ప్రశ్నలు మాత్రం భాషేతర, భాష సబ్జెక్టులకు ఒకే విధంగా ఉంటాయి. గతంలో బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు ఉండగా వీటిని తొలగించారు. వీటి స్థానంలో ఒక్క మార్కు ప్రశ్నలు తీసుకొస్తున్నారు. ఏపీలోనూ ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తున్నందున ప్రశ్నపత్రాల రూపకల్పనలోనూ ఈ మార్పు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది.

## శ్రీశైలంలో
# భక్తుల కిటకిట..

**సెలవు రోజులు కావడంతో శ్రీశైలంలో భక్తుల కిటకిట..**

**ఆలయ మాడవీధుల్లో భక్తుల సందడి..**



నంద్యాల, జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జ్యోతిర్లింగాలలో ఒకటైన ద్వాదశి లింగేశ్వరాలయంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవస్థానంకు భక్తులతో పోటెత్తింది. శనివారం వేకువజామునుండే

- తరువాయి 2లో..

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## చైనాపై ఆధారపడటమేనా?

కీలకమైన ఖనిజాల సరఫరా గొలుసులో చైనా ప్రపంచం మొత్తంమీద ఆధిపత్యం వహిస్తోందన్న సంగతి అందరికీ తెలిసిందే. అరుదైన ఖనిజాలనుంచి 78 శాతం కేథోడ్లను, 85 శాతం ఏనోడ్లను, 70 శాతం బ్యాటరీ సెల్స్‌ను, 95 శాతం పెర్మనెంట్ మాగ్నెట్లను చైనా తయారు చేస్తోంది. చైనాలో 60 శాతం అరుదైన ఖనిజాలు ఉన్నాయి. అత్యంత శక్తివంతమైన భూఅయస్కాంత తయారీకి సంబంధించిన సాంకేతికతపై ప్రాపర్టీ హక్కులను చైనా తన సంరక్షణలో ఉంచుకుంది. అరుదైన ఖనిజాల ప్రాముఖ్యతను ఏనాడో చైనా గుర్తించింది. 1990 ప్రారంభంలో అమెరికా తన కీలకమైన ఖనిజాలను ప్రాసెస్ చేయడంపై దృష్టి పెట్టకుండా చైనాకు ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇదే చైనాకు ఖనిజాలపై గుత్తాధిపత్యం సాధించడానికి అవకాశం కల్పించింది. ప్రాసెసింగ్ విషయానికి వస్తే ప్రపంచం మొత్తం మీద నికెల్‌లో 35 శాతం చైనా ప్రాసెస్ చేస్తోంది. 50 నుంచి 70 శాతం లిథియమ్, కోబాల్ట్, 90 శాతం అరుదైన ఖనిజాలను ప్రాసెస్ చేస్తోంది. గెలీయమ్, జెర్మేనియమ్ తదితర అరుదైన ఖనిజాల ఎగుమతులు, సరఫరాలపై చైనా గత ఏడాది కాలంగా ఆంక్షలు విధిస్తోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆంక్షలను చైనా ఇటీవల మరింత కఠినతరం చేసింది. ఆధునిక యుగ పరిశ్రమలకు ఎంతో అవసరమైన ఈ అరుదైన ఖనిజాల తవ్వకం, శుద్ధి చేయడంపై చైనా తన గుత్తాధిపత్యాన్ని భౌగోళిక, రాజకీయ బేరసారాల పాచికగా ఉపయోగిస్తోంది. అమెరికా తన ప్రధాన శత్రువే అయినప్పటికీ, ఈ ఖనిజ మూలకాల ఎగుమతి, సరఫరాను మరింత కట్టుదిట్టం చేయడంతో భారత్‌తోపాటు మిగతా దేశాలు అనుకోని కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తోంది.

చైనా తన సరఫరాను ఆయుధీకరణగా మారుస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనాను ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ అపురూప ఖనిజాల తవ్వకం, ప్రాసెస్ వంటి విధానాలను ప్రోత్సహించే విషయంలో ఎదురవుతున్న సవాళ్లకు భారత్ తనకు తానే చాలా ఆలస్యంగా మేల్కొంది. కానీ ఇది అంత సులువైన విషయం కాదు. ఈ విషయంలో పురోగతి చాలా మందగమనంలా సాగుతోంది. అందువల్ల మిగతా దేశాల మాదిరిగానే భారత్ కూడా సమీప కాలంలో చైనాపైనే ఆధారపడక తప్పదు. అరుదైన భూ మూలకాలు అంటే వాటి లభ్యత బట్టి కాదు. వాటిని వెలికితీసి ఉపయోగానికి అనువుగా శుద్ధి చేయడమే క్లిష్టతరమైన ప్రక్రియ. ఇది ఎంతో వ్యయంతో కూడుకున్నదే కాక, అత్యధిక కాలుష్యానికి దారితీసే ప్రక్రియ.

క్లీన్ ఎనర్జీ, ఎలెక్ట్రానిక్స్, డిఫెన్స్, ట్రాన్స్‌పోర్టేషన్, టెలికమ్యూనికేషన్స్, ఎరువులు, ఫార్మాక్యూటికల్స్, విద్యుత్ వాహనాలకు, కీలకమైన ముడి వనరులుగా వీటి ప్రాధాన్యం పెరుగుతోంది. మిలిటరీ సామగ్రి, ఆయుధాల్లోనూ కొన్ని అరుదైన ఖనిజాల అవసరం ఉంటోంది. వీటన్నిటికన్నా మరో కారణం ఏమంటే అమెరికాను వాటినుంచి దూరం చేయాలని చైనా అనుకుంటోంది. భారత్ విషయానికి వస్తే విద్యుత్ వాహనాలను, ఎలక్ట్రానిక్స్‌ను భారీ స్థాయిలో తయారు చేయాలనే అత్యంత ప్రతిష్ఠాత్మక విధానానికి అరుదైన భూ అయస్కాంతాలు ఎంతోఅవసరం. టారిఫ్‌లను అత్యధికంగా విధించడం కన్నా చైనా నుంచి ఈ అరుదైన ఖనిజ మూలకాలు సరఫరా అయ్యేలా ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ఇటీవల తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

చైనా నుంచి ఈ ఖనిజ మూలకాల సరఫరా కొనసాగేలా వాణిజ్యపరంగా, దౌత్యపరంగా ప్రయత్నాలు చేస్తామని సూచించినప్పటికీ చైనాతో ప్రత్యక్షంగా చర్చలు సాగించడానికి భారత్ దూరం గా ఉంటోంది. ఈ విషయంలో చైనా గుత్తాధిపత్యాన్ని ఛేదించడానికి, అరుదైన ఖనిజ మూలకాల ఉత్పత్తిలో ప్రపంచ మార్కెట్‌లో చైనా భాగస్వామ్యం క్షీణించేలా చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు సాగుతున్నప్పటికీ వచ్చే దశాబ్దంలో ఈ ప్రభావం అంతగా ఉండదని అంతర్జాతీయ ఇంధన సంస్థ అంచనావేస్తోంది. అంటే దీని అర్థం పొరుగు విరోధి దేశమైన చైనా దయాదాక్షిణ్యాలపై భారత్ కొంతకాలం ఆధారపడక తప్పదని చెప్పవచ్చు. దీన్ని సవాలుగా తీసుకొని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఈ కీలకమైన ఖనిజ మూలకాల తవ్వకాలను విస్తరింప చేసింది. భారత్ 30 ఖనిజాలను ఎంతో కీలకమైనవిగా గుర్తించింది.

అమెరికా 50 ఖనిజాలు, జపాన్ 31 ఖనిజాలు, బ్రిటన్ 18 ఖనిజాలను కీలకమైనవిగా గుర్తించాయి. 2023లో కీలకమైన ఖనిజ వేలాన్ని భారత్ ప్రారంభించింది. 20 బ్లాక్‌ల్లో ఈ వేలం నిర్వహించింది. జమ్మూకశ్మీర్ రియాసి జిల్లాలో 5.9 మిలియన్ టన్నుల లిథియమ్ నిల్వలను కనుక్కొని ఆ నిల్వలను వేలం వేసింది. మరో 500 బ్లాక్‌ల ఖనిజాలను వేలం వేయాలన్న లక్ష్యం పెట్టుకున్నారు. ఈ మైనింగ్ బ్లాక్‌ల వేలం గత మార్చిలో ఐదోసారి పిలిచినా పరిమిత భౌగోళిక డేటా, నిలకడలేని పాలనా విధానాల వల్ల ఎవరూ అంతగా ఆసక్తి చూపించడం లేదు. సెమీకండక్టర్ల ఉత్పత్తిలో ప్రపంచస్థాయి దేశంగా స్థానం పొందాలని భారత్ ఆకాంక్షిస్తోంది.

ఈ మేరకు గత ఏడాది అమెరికాతో వాణిజ్యపరమైన చర్చల్లో కీలకమైన ఖనిజాల విషయంలో ఒప్పందం కుదిరింది. ఖనిజాలను వెలికితీయడం, వేరుచేయడం, ప్రాసెస్ చేయడం, దానికి సంబంధించిన సాంకేతికత పంచుకోవడం, తదితర అంశాలు ఈ ఒప్పందంలో చోటుచేసుకున్నాయి. అరుదైన ఖనిజాల తవ్వకంలో భారత్ స్వయం సామర్థం సాధిస్తుందా లేక చైనా పైనే ఆధారపడడం కొనసాగిస్తుందా అన్నది భవిష్యత్‌లో తేలవలసిన అంశాలు. 2030 నాటికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన హరిత పరివర్తన లక్ష్యాలు సాధించాలన్న పట్టుదల ఉంటే ఈ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం పరిష్కరించవలసి ఉంది. ఈ విషయంలో విధానాలతో స్వల్పంగా మార్పులు చేసుకునే సమయం ముగిసింది.

# రేపు భూమికి తిరిగి రానున్న శుక్లా సహా వ్యోమగాములు

- భూమికి తిరిగి వచ్చాక వారం రోజులు క్వారంటైన్‌కు శుభాంశు శుక్లా
- కాలిఫోర్నియాలో ల్యాండ్ కాగానే క్వారంటైన్‌కు తరలింపు
- వారం రోజుల పాటు వారి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించనున్న ఇస్రో వైద్యులు



**దిల్లీ:** యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్‌-ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా , మరో ముగ్గురు వ్యోమగాములు ఈనెల 14న భూమికి తిరిగి రానున్నారు. జులై 15న కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ అయిన వెంటనే వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెుస్కీ, టిబర్ కపులు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూ వాతావరణానికి వారి శరీరాలు అలవాటుపడేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. అంతరిక్షం నుంచి భూమికి బయల్దేరే ముందు కూడా వారికి పలు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారన్నారు. క్వారంటైన్‌లో ఉన్న వారం రోజుల్లో అంతరిక్ష యాత్ర వల్ల వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని వైద్యాధికారులు అధ్యయనం చేస్తారని తెలిపారు. వారి శరీరంలో రక్త ప్రవాహం, హృదయనాళాలు, మెదడు పనితీరును అంతరిక్ష యాత్ర ఎలా ప్రభావితం చేసిందనే విషయాలను పరిశీలిస్తారన్నారు.

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శు భాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈనెల 14న భూమికి తిరిగి రానున్నట్లు అంతరిక్ష పరిశోధన సంస్థ- నాసా వెల్లడించింది. యాక్సియం-4 మిషన్ ద్వారా శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెుస్కీ, టిబర్ కపు ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి గతనెల 25న నింగిలోకి దూసుకెళ్లారు. 28 గంటల ప్రయాణం తర్వాత వారు ఐఎస్ఎస్‌లో ప్రవేశించారు. దాదాపు రెండు వారాలుగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుభాంశు శుక్లా.. ఏకంగా 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు యాక్సియం స్పేస్ వెల్లడించింది. వ్యోమగాములు ఇప్పటివరకు దాదాపు 230 సార్లు భూమిని చుట్టి వచ్చారని పేర్కొంది.

### ఈనెల 15, 16వ తేదీల్లో

## సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

వాటికి అవసరమైన నిధులు, పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. జులై 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు. జులై 16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్ కు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## అప్పుడే ఓ నిర్ణయానికి రావొద్దు

వ్యాఖ్యలు చేశారు. తుది నివేదిక వచ్చే వరకు వేచి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. శనివారం రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. విమాన ప్రమాదంపై ఇది ప్రాథమిక నివేదిక మాత్రమే. మంత్రిత్వ శాఖలో ఈ నివేదికపై మేము విశ్లేషిస్తున్నాం. విమాన ప్రమాదంపై అప్పుడే తుది నిర్ణయానికి రావొద్దు. నివేదికపై మేము వారితో సమన్వయం చేసుకుంటున్నాం. తుది నివేదికలు త్వరలో వస్తాయని మేము ఆశిస్తున్నా. అనంతరం, ఒక నిర్ణయానికి వచ్చే వీలు ఉంటుంది. విమానయాన పరిశ్రమకు పైలట్లు, సిబ్బంది పరంగా ప్రపంచంలో మనకు అత్యంత అద్భుతమైన శ్రామిక శక్తి ఉంది. ఇది నేను నిజంగా నమ్ముతున్నాను. పైలట్లు, సిబ్బందే విమానయాన పరిశ్రమకు వెన్నెముక' అని ఆయన చెప్పుకొచ్చారు.

### ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికిపది కారణాలు..

(ఇఎఎఫ్ఆర్) డేటా ప్రకారం సంఘటన సమయంలో రెండు ఇంజన్లలో ఎన్ 2 (ఎన్ 2 అనేది అధిక పీడన్ స్పూల్ (కంప్రెసర్ మరియు టర్బైన్) యొక్క భ్రమణ వేగాన్ని సూచిస్తుంది. ఇది ఇంజను పనితీరును పరీక్షించడానికి చాలా కీలకం.) విలువలు కనీస ఐడిల్ వేగం కంటే తక్కువకి పడిపోయాయి.

ఝ మొదటి ఇంజన్ ప్రారంభం కంటే..కొద్దిసేపటి తర్వాత వేగం పెంచింది.

ఝ రెండో ఇంజన్ మాత్రం.. వేగాన్ని పెంచుకోలేకపోయింది.

ఝ ఇంధనం తీసుకుని.. ఇంజన్లు తిరిగి వేగం పుంజుకునే సమయంలో.. రెండు ఇంజన్లలో ఎగ్జాస్ట్ గ్యాస్ ఉష్ణోగ్రత (ఇజిటి) పెరిగినట్లు ఇఎఎఫ్ఆర్ డేటా తెలిపింది. ఇజిటి పెరిగితే మంటలు చెలరేగుతాయి.

ఝ ఈ సంఘటనలో వెనుక ఇంజన్ పూర్తిగా దెబ్బతింది. దీంతో డేటాను డౌన్‌లోడ్ చేయలేమని ఎఎఐబి తెలిపింది.

ఝ జిఇ జెనెక్స్ -1బి ఇంజన్ ఆపరేటర్లు.. వాటి తయారీదారులకు ఎఎఐబి బోయిగ్ 787-8 విమానాలు ఎటువంటి భద్రతా సిఫార్సులను జారీ చేయలేదు. అంటే ఇంజను తయారీదారులకు, ఆపరేటర్లకు ఎఎఐబి ఎలాంటి భద్రతా సిఫార్సులు చేయలేదు.

ఝ ప్రయాణీకుల నుంచి కానీ.. ఇతరుల నుంచి తీసుకున్న ఆధారాల ద్వారా.. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని ఎఎఐబి వెల్లడించింది.

## 23 మంది మావోయిస్టులు లొంగుబాటు..

### సుక్మాలో నయా పోలీసు చరిత్ర

పర్వం వేగం పుంజుకొంది. తాజాగా లొంగుబాట పట్టిన 11 మంది మావోయిస్టుల్లో ఒక్కొక్కరి తలకు రూ.8 లక్షలు, నలుగురికి రూ.5 లక్షలు, ఒకరికి రూ.3 లక్షలు, ఏడుగురుకి రూ.1 లక్ష చొప్పున మొత్తం రూ.1 కోటి 18 లక్షల రివార్డును ప్రభుత్వం ప్రకటించిన విషయం విధితమే. ఈ రివార్డు మొత్తం లొంగిపోయిన మావోయిస్టులకు అందజేస్తారు. ఇక చత్తీస్ గడ్ ప్రభుత్వం వీరికి పునరావాస పథకాన్ని అమలు చేస్తుంది. శుక్రవారం కూడా 22 మంది మావోయిస్టులు లొంగిపోగా.. వీరిలో 8 మంది మహిళలు ఉన్నారు. వీరందరి తలపై రూ.37లక్షల రివార్డు ఉంది. ఈ రివార్డుతో పాటు ఒక్కొక్కరూ రూ.25,000లు పునరావాస పథకంలో అందుకున్నారు. 2024 నుంచి ఇప్పటి వరకూ 792 మంది మావోయిస్టులు లొంగిపోయారని చత్తీస్ గడ్ పోలీసులు ప్రకటించారు.

### సిట్ విచారణకు డుమ్మా కొట్టిన విజయసాయిరెడ్డి

నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నందువల్ల విచారణకు హాజరుకాలేకపోతున్నానని... విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయి తొలిసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఆ సందర్భంగా కుంభకోణంలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను ఆయన వెల్లడించారు. ఇప్పటి వరకు ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం రిమాండ్ లో ఉన్నారు. మరోవైపు, ఈ ఉదయం విజయసాయి చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనేవిధంగా భగవద్గీత శ్లోకాన్ని ఆయన పోస్ట్ చేశారు.

## 20 మందిని కస్టడీలోకి...

### వాళ్ల అరెస్ట్ చూపించలేదు... కోర్టులో ప్రవేశపెట్టలేదు: జగన్

దుయ్యబట్టారు. చట్టానికి లోబడి నిరసనలు తెలిపినా అక్రమ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని జగన్ మండిపడ్డారు. "గుంటూరు మిర్చియార్డులో రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు ఒక కేసు పెట్టారు. రామగిరిలో లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లినప్పుడు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు పెట్టారు. పొదిలిలో పొగాకు రైతులను పరామర్శించేందుకు వెళితే మూడు కేసులు పెట్టి 15 మందిని అరెస్ట్ చేశారు. పల్నాడులో పోలీసు వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే ఐదు కేసులు నమోదు చేశారు. 131 మందికి నోటీసులు జారీ చేశారు. సినిమా పోస్టర్ ప్రదర్శించిన యువకుడిని జైల్లో పెట్టారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగారుపాళ్యంలో మామిడి రైతులను పరామర్శించడానికి వెళితే ఐదు కేసులు పెట్టి 20 మందిని కస్టడీలోకి తీసుకున్నారని జగన్ మండిపడ్డారు. వారిని అరెస్ట్ చేసినట్టు చూపించలేదని, కోర్టులో హాజరుపరచలేదని అన్నారు. తన ప్రతి పర్యటనలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి రైతులను రానీయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకోసం పోలీసు వ్యవస్థను వాడుకోవడం సరికాదని అన్నారు.

## ఏపీలో 5 నగరాలకు కేంద్రం 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు...

రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నగరాల పౌరులను, స్థానిక సంస్థలను అభినందించింది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రాష్ట్రంలో పరిశుభ్రతపై అవగాహనను మరింత పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల

29,211 మంది, మహిళలు 4,710 మంది ఉన్నారని గురువారం విడు దల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగా విశాఖపట్నం కేంద్రంలో 10,354, కాకినాడ కేంద్రంలో 5,502, గుంటూరు కేంద్రంలో 7,323, 6,320, తిరుపతి కేంద్రంలో 4,417 మంది ఎంపికయ్యారని వెల్లడించారు. అభ్యర్థులు వారి మార్కుల జాబితాల కోసం https://slprb.ap.gov.in/UI/index వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు. కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల%=ఖుయిఅజ ఖబమ్లుతీ వీవవఅఖు%: కానిస్టేబుల్ రాత పరీక్షా ఫలితాలు విడుదల చెల్లించిన ఫీజును అభ్యర్థులు వారి ఒఎంఆర్ షీట్లను పరిశీలించు కునేందుకు ఈ నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకూ వెబ్సైట్లో అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. ఒఎంఆర్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 12వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడంతోపాటు రూ.వెయ్యి ఫీజు చెల్లించాలని తెలిపారు. వెరిఫికేషన్లో మార్కులు పెరిగితే చెల్లించిన ఫీజును అభ్యర్థికి వెనక్కి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాల వివరాలను ఎస్ఎంఎస్, ఇమెయిల్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం, 94414 50639 లేదా 91002 03323 నంబర్లకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల లోపు సంప్రదించవచ్చని సూచించారు.

## శ్రీశైలంలో భక్తుల కిటకిట..

ఆలయమాడవిధుల్లో సందడి వాతావరణం నెలకొంది. వరుసగా సెలవులు రావడంతో భక్తులు తాకిడి అధికమైంది. శ్రీశైల పుణ్య క్షేత్రానికి తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. శ్రీశైలంలోని పలు పురవీధులు భక్తులతో నిండిపోయాయి. దేవస్థానంకు అధిక సంఖ్యలో భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ అధికారులు తెల్లవారుజామున మూడు గంటలకే ఆలయద్వారాలు తెరిచారు. మంగళవాయిద్యాలు, సుప్రభాతసేవ, ప్రాతఃకాలపూజ, మహామంగళహారతి సేవలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివార్ల దర్శనాలకు భక్తులకు అవకాశం కలిగించారు. వేకువజామునే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్ల దర్శనాలకు ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. రద్దీ అధికంగా ఉండడంతో ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు, క్యూకాంప్లెక్, ఆర్జిత సేవాక్యూలైన్లు వేకువజామునుంచే భక్తులతో నిండిపోయాయి. భక్తులతాకిడి దృష్ట్యా స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జితసేవల్లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉభయ దేవాలయాల నిర్వహణలో ఆయావిభాగాల అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధులు నిర్వహించారు. అధిక సమయం పాటు క్యూలైన్లు, క్యూ కాంప్లెక్స్ లలో వేచిఉన్న భక్తులకు దేవస్థానం సిబ్బంది, శివసేవకులు అల్పాహారం, బిస్కెట్లు తాగునీరు పంపిణీ చేశారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి అమ్మవార్ల దర్శనానికి మూడు నుండి నాలుగు గంటలకు పైగా సమయం పట్టిందని భక్తులు పేర్కొంటున్నారు. స్వామిఅమ్మవార్ల దర్శనాంతరం భక్తులు స్వామిఅమ్మవార్ల దేవస్థానం అన్నదాన భవనంలో మహాప్రసాదాన్ని స్వీకరించి, స్వామివార్ల లడ్డుప్రసాదముల విక్రయకేంద్రాల వద్ద భక్తులు బారులుతీరారు. స్వామివార్లను సుమారు 50వేలకు పైగా భక్తులు దర్శించుకున్నట్లు అధికారుల అంచనా. స్వామి అమ్మవార్ల దర్శనానతరం భక్తులు క్షేత్రానికి అనుసంధానమైన సాక్షిగణపతి,హఠ కేశ్వరం,పాలధార-పంచదార, శిఖరేశ్వరాలయం, ఆలయాల వద్ద భక్తులు పోటెత్తారు. అదేవిధంగా శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తి నీటిని దిగువ నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్న దృశ్యాలను, కృష్ణమ్మ పరవళ్లను తిలకించేందుకు వచ్చిన పర్యాటకులతో సందడి వాతావరణం నెలకొంది. ఈ వాతావరణం మరో రెండు రోజులపాటు దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నట్లు అందుకు తగిన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కార్యనిర్వాహన అధికారి శ్రీనివాసరావు తెలిపారు.



# భద్రాచలం వద్ద పెరుగుతోన్న నీటిమట్టం

భద్రాచలం జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎగువ నుండి చేరుతోన్న వరద నీటి కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. శనివారం ఉదయం 10 గంటలకు 41.1 అడుగులుగా నీటిమట్టం నమోదయింది. మొదటి ప్రమాద హెచ్చరిక (43అడుగులు) కు చేరువలో నీటిమట్టం చేరుకుంది.

# ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌తో రేవంత్ రెడ్డి భేటీ

- తెలంగాణ అభివృద్ధి అంశంపై చర్చ
- సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న ముఖ్యమంత్రి
- రాష్ట్ర ఆదాయం వడ్డీలకే సరిపోతోందని రేవంత్ రెడ్డి ఆందోళన

హైదరాబాద్ జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని జుబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ ఎస్. మహేంద్ర దేవ్‌తో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం ముందుకు వెళుతుందని రేవంత్ రెడ్డి అన్నారు. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించినట్లు ముఖ్యమంత్రి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. అనుసంధానంగా రేడియల్ రోడ్లను కూడా నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి



కుంటుపడుతోందని, తిరిగి చెల్లించడం కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డీలు చెల్లించడానికే అధిక ఆదాయం ఖర్చు చేయవలసి వస్తోందని అన్నారు. అధిక వడ్డీ రేట్లకు తీసుకున్న రుణాలపై వడ్డీ తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.

# అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు: షర్మిల

- వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల సమస్యలపై షర్మిల ఆందోళన
- సీఓఏ అధికారులను కలిశానని షర్మిల వెల్లడి
- సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీ వెళతామని స్పష్టీకరణ

అమరావతి జులై 12 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కడపలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీఓఏ) అధికారులతో భేటీ అయిన షర్మిల, విద్యార్థుల భవిష్యత్తు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆమె ఎక్స్ లో స్పందించారు. "కడప వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విద్యార్థుల పక్షాన సీఓఏ అధికారులను విజయవాడలో కలవడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారు. ఇప్పుడు విద్యార్థులకు సర్టిఫికెట్లు రావడం లేదు. వందలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదు. విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విద్యార్థుల కష్టాలు నేను ప్రత్యక్షంగా చూశా. ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది. రెండేళ్లుగా విద్యార్థులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదు. వెంటనే సీఓఏ అనుమతులు తీసుకొని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాం. ఢిల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించాం. ఒక నెల



గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిద్దుతున్నాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్ఆర్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళతామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# అనుపమ్ ఖేర్ దర్శకత్వంలో చిత్రం.. వీక్షించిన రాష్ట్రపతి..



న్యూఢిల్లీ: ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ దర్శకుడిగా అవతారం ఎత్తారు. గతంలో ఆయన 'ఓం జై జగదీష్' అనే సినిమాను తెరకెక్కించారు. తాజాగా ఆయన 'తన్వీ ది గ్రేట్' అనే సినిమాను రూపొందించారు. ఈ చిత్రాన్ని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీక్షించారు. రాష్ట్రపతి భవన్‌లో ఆమకోసం ప్రత్యేక షో వేశారు. చిత్ర బృందంతో కలిసి రాష్టపతి ఈ సినిమా చూశారు. ఈ విషయాన్ని అనుపమ్ ఖేర్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. "త్రివిధ దళలకు అధిపతి, సుప్రీం కమాండర్ మా సినిమాను చూడటం సంతోషంగా ఉంది. సినిమా చివర్లో ఆమె చప్పట్లు కొట్టడం చూసి నా కల సాకారమైంది. ఒక దర్శకుడిగా ఇంత కన్న ఏం ఆశించగలను" అని ఆయన అనుపమ్ ఖేర్ పేర్కొన్నారు. భారత సాయుధ దళాలకు నివాళిగా 'తన్వీ ది గ్రేట్' సినిమాను రూపొందించారు. శుభాంగి దత్ ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ సినిమాలో జాకీ ష్రాఫ్, అరవింద స్వామి, బొమన్ ఇరానీ, పల్లవి జోషి, నాజర్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందించారు. జులై 18న ఈ సినిమా విడుదల కానుంది.

## వీసా వస్తే సరిపోదు..

# 'బహిష్కరణ ముప్పు'పై అమెరికా వార్నింగ్





అమెరికా : అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వలసదారులపై కఠిన వైఖరి అనుసరిస్తున్నారు. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. అయితే, వీసా పొందిన తర్వాత కూడా నిబంధనలు పాటించకపోతే 'బహిష్కరణ ముప్పు' తప్పదని అగ్రరాజ్యం తాజాగా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని యూఎస్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది.

"వీసా మంజూరుతోనే వలసదారులపై స్క్రీనింగ్ ఆగిపోదు. వారి ప్రతి కదలికను నిశితంగా గమనిస్తూనే ఉంటాం. అమెరికా చట్టాలు, ఇమిగ్రేషన్ నిబంధనలను వీసాదారులు తప్పనిసరిగా పాటించాల్సిందే. వాటిని అతిక్రమిస్తే మాత్రం తక్షణం వీసాలను రద్దు చేసి దేశం నుంచి వెళ్లగొడతాం" అని ఎంబసీ తమ పోస్ట్‌లో స్పష్టంచేసింది.

వీసా దరఖాస్తుదారులు తప్పనిసరిగా తమ ఐదేళ్ల సోషల్ మీడియా ఖాతాలను సమర్పించాల్సి ఉంటుందని ఇటీవల అమెరికా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఫేస్‌బుక్, లింక్డిన్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలనూ, అందులో అభ్యర్థులు చేసిన పోస్టులు, కామెంట్లు, వెల్లడించిన అభిప్రాయాలనూ అగ్రరాజ్య అధికారులు పరిశీలిస్తారు. అలా అని వాటిలో ఉన్న పోస్టులు ఏవీ ఇప్పుడు డిలీట్ చేయడానికి వీల్లేదు. ఒకవేళ అలా చేసినట్లు కనిపిస్తే పరిశీలన మరింత లోతుగా వెళ్లి తనిఖీ చేసే అవకాశం ఉంటుంది. ఈ వివరాలను ఇవ్వకపోతే వీసా తిరస్కరిస్తారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమైన ఆలోచనలు ఉన్నట్టు కనిపించిన వ్యక్తులను దేశంలోకి రాకుండా చూడటం కోసం ఈ 'సోషల్ మీడియా వెట్టింగ్'ను అగ్రరాజ్యం తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

# భారత్‌లోని యూజర్లకు 'ఎక్స్' గుడ్ న్యూస్..

## ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌పై భారీ తగ్గింపు



అమెరికా : ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం 'ఎక్స్' భారత్‌లోని యూజర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. దేశంలో ఎక్కువమంది యూజర్లకు చేరువయ్యేందుకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను భారీగా 48 శాతం తగ్గిస్తున్నట్లు తన నిర్ణయాన్ని ప్రకటించింది. భారత్‌లోని యూజర్లకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కోసం ఇప్పటివరకు నెలకు రూ.900 వసూలుచేయగా.. దానిని రూ.470కి తగ్గించింది. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకున్న వినియోగదారులు బ్లూటిక్ పొందడం సహా సుదీర్ఘ పోస్టులు చేసుకోవడానికి సంస్థ వీలు కల్పిస్తోంది.

వెబ్ మోడ్‌లో ఎక్స్‌ను వినియోగించే వారికి ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా ఇప్పుడు రూ.650 నుంచి నెలకు రూ.427కి తగ్గించింది. నెలవారీ బేసిక్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను రూ.243.75 నుంచి రూ.170కి దాదాపు 30 శాతం తగ్గించింది. బేసిక్ వినియోగదారుల వార్షిక సబ్‌స్క్రిప్షన్‌లను కూడా రూ.2,590.48 నుంచి రూ.1,700 తగ్గించినట్లు ఎక్స్ వెల్లడించింది. తన ప్లాట్‌ఫామ్ ఆదాయాన్ని పెంచుకొనేందుకు 'ఎక్స్' 2023 అక్టోబర్‌లో తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది. యాడ్- ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ ఆర్టికల్స్ రాసే సౌలభ్యం, సూపర్‌గ్రోక్, గ్రోక్ 4 వంటి %రూ×% ఫీచర్ వంటి ప్రత్యేక యాక్సెస్‌ను ఇది వినియోగదారులకు అందిస్తోంది. ఈ ప్లాన్‌ను కూడా తాజాగా రూ.3,470 నుంచి రూ.2,570కి తగ్గించినట్లు ఎక్స్ వెల్లడించింది. మొబైల్‌లో ప్రీమియం ప్లస్ ప్లాన్‌ను వినియోగించే వారికి గతంలో నెలకు రూ.5,100 ఖర్చు అవుతుండగా.. ప్రస్తుత తగ్గింపుతో కేవలం రూ.3,000లకే అందుబాటులోకి వస్తోంది.




తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
ఆదివారం 13 జులై 2025

# ఈరోజు చంద్రన్న పాలనలో పరవళ్లు తొక్కుతున్న అభివృద్ధి, సంక్షేమం

**-టీడీపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.**







**అమలాపురం, జులై 12(తెలుగు రాష్ట్రం విలేఖరి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రమణబాబు పర్యటించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ అల్లాడ స్వామినాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, అమలాపురం పట్టణ టీడీపి అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్ర బోస్, జంగా అబ్బాయి వెంకన్న, పెచ్చెట్టి విజయలక్ష్మి, వార్డు 50వ. బూత్ కన్వీనర్ వెలిగెట్ల రామ లక్ష్మణ రావు, కార్యదర్శి భాస్కర్ల రామకృష్ణ, గంధం శ్రీను, నల్లా చిట్టిబాబు, మామిడిపల్లి సురేష్, శెట్టిబత్తుల రాజబాబు, భారత్, భాసీర్, తదితరులు పాల్గొన్నారు...

# కేంద్రీయ విద్యాలయం మంజూరుపై ఎమ్మెల్సీ కుడుపూడి హర్షం



**అమలాపురం, జులై 12(తెలుగు రాష్ట్రం విలేఖరి) :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం 7.1/2 ఎకరాలు భూసేకరణకై మూడు కోట్ల 30 లక్షలు విడుదలకు కృషిచేసిన అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ కు ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. సిబిఎస్ సి సిలబస్ దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదని, అటువంటి శిక్షణను కోనసీమ జిల్లా వాసులు ఎస్సీ, బీసీ, అగ్రవర్ణ పేదలకు అందుబాటులోకి విద్య రావటం అభినందనీయమని అన్నారు. సీబీఎస్సీ సిలబస్ చదివిన విద్యార్థులు దేశంలోనే ఐఐటి, ఐఐఎం వంటి ఉత్తీర్ణులవుతారని అన్నారు. ఇప్పటి వరకు హైదరాబాదులో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయం ద్వారా ఎంపికైన విద్యార్థులు ప్రపంచ స్థాయిలో సీఈవోలుగా పని చేస్తున్నారని, నేడు కోనసీమ జిల్లాలో ఇటువంటి విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తున్న కోనసీమ ముద్దుబిడ్డ, మాజీ లోక్సభ స్పీకర్ దివంగత జిఎంసి బాలయోగి కుమారుడుగా హరీష్ మాధుర్ చూపిస్తున్న చొరవకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ అన్నారు. ఈ సమావేశంలో మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి త్రినాధ రావు, దండుమేను రూపేష్, ముంగర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మారాజు మన ముఖ్యమంత్రి.

**-రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే.**




**రావులపాలెం, జూలై 12(తెలుగు రాష్ట్రం విలేఖరి) :** నియోజకవర్గంలో ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి అందిన చెక్కులను రావులపాలెం క్యాంపు కార్యాలయంలో శనివారం పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వంతో స్పందించే మనసున్న మారాజు మన ముఖ్యమంత్రి చంద్రబాబు. గతంలో వైసీపీ హయాంలో తొలగించిన సీఎం రిలీఫ్ ఫండ్ను పునరుద్ధరించి, అర్హులకు మళ్లీ అండగా నిలుస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 55 చెక్కులు పంపిణీ కాగా, వాటి విలువ రూ.40,27,237 రూపాయలు. బాధితులు చెక్కులు అందుకుని సీఎం చంద్రబాబుకు, స్థానిక ఎమ్మెల్యే సత్యానందరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తజనసంద్రంగా కోనసీమ తిరుమల.

**-శనివారం స్వామివారి ఆదాయం రూ.62,52,971 లు**



**ఆత్రేయపురం: జూలై 12,(తెలుగు రాష్ట్రం విలేఖరి) :** కోనసీమ తిరుమల, ఏడు వారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు చందన స్వరూపుడు డాక్టర్.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి భక్తులు వేలాదిగా పోటెత్తారు. స్వామి వారి దర్శనానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు ప్రతి శనివారం విచ్చేసి స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఇక్కడ స్వామి వారి విశిష్టత ప్రత్యేకం స్వామివారిని ఏడు శనివారములు క్రమం తప్పకుండా దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తే భక్తుల కోరికలు నెరవేరుతాయని ఇతి బాధలన్నీ తొలగి సుఖ శాంతులు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ ఆలయం కోనసీమ ముఖద్వారం రావులపాలెం నుండి 7 కిలోమీటర్ల దూరంలో వాడపల్లి గ్రామంలో ఉంది. ఇక్కడ భక్తులకు స్వామి ఎర్రచందన స్వరూపంలో దర్శనమిస్తారు. ఈ ఆలయంనకు ప్రతి శనివారం సుమారు 70 వేల నుండి లక్ష మంది భక్తులు విచ్చేసి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారని ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు తెలియజేశారు. శనివారం ఒక రోజు ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 8,41,350, విశిష్ట దర్శనం ద్వారా రూ.14,37,400, స్వామివారి వేదాసిర్వచనం ద్వారా వచ్చిన రూ. 24,35,112, అన్నదాన ప్రసాదం ద్వారా స్వామి సేవా రూ. 98,060, లడ్డువిక్రయం ద్వారా రూ. 7,03,290, శ్రీ స్వామివారి పులిహోర ప్రసాదం విక్రయం ద్వారా వచ్చిన రుసుము రూ.2,83,470, వివిధ సేవల ద్వారా వచ్చిన మొత్తం వెరసి రూ. 62,52,971 లు సాయంత్రం 4గంటల వరకు వచ్చిన ఆదాయమని ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఆలయం వద్ద ధర్మపథం లో భాగంగా విశాఖపట్నం వాస్తవ్యులు నృత్య భారతి డాన్స్ అకాడమీ వారిచే కూచిపుడి నృత్య ప్రదర్శన చిన్నారితో నిర్వహించారు. ఆలయ పరిసరాలలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఆత్రేయపురం ఎస్సై రాము తన సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు.

# రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి పరిపాలన.- ఎమ్మెల్యే బండారు





**రావులపాలెం, జూలై 12: (తెలుగు రాష్ట్రం విలేఖరి) :** ప్రజల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. శనివారం రావులపాలెం మండలం ఊబలంకలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రజల కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం కాలంలో ఎదురైన ఇబ్బందులను ప్రజలకు గుర్తు చేశారు. వైసీపీ విధ్వంస పాలనకు, కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న వికాసానికి తేడా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజల ఆశలకు అనుగుణంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలోని చిన్నారులతో మాట్లాడారు. తల్లికి వందనం పథకం జమ అయ్యిందా అని వారికి అడిగి తెలుసుకున్నారు. వందనం వచ్చిందని బాలికలు చెప్పినప్పుడు ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. కొంతసేపు వారితో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి నిధులు కేటాయించాలని వినతి

**- రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు వినతిపత్రాన్ని అందించిన భీమవరం మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు**



**భీమవరం జూలై 12,(తెలుగు రాష్ట్రం విలేఖరి) :** భీమవరం మండలంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపానికి ఎంపీ నిధులు కేటాయించాలని మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు కోరారు. శనివారం రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణకు భీమవరంలోని వారి కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పత్రిపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ భీమవరం మండలంలోని 33 గ్రామాల ఆర్యవైశ్యులు, సంఘ సభ్యుల సహాయ సహకారాలతో భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో 27 సెంట్లు స్థలాన్ని సేకరించి రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని, ఈ స్థలంలో ఆర్యవైశ్యుల కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని, కళ్యాణ మండపానికి ఎంపీ నిధుల కేటాయించాలని కోరుతున్నామని అన్నారు. దీనిపై రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ మాట్లాడుతూ తప్పకుండా కళ్యాణ మండపానికి నిధులు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి సోము, రంగ వరప్రసాద్, కోశాధికారి సోము వెంకటేష్, బచ్చు కాశీ, జూలూరి నాగేశ్వరావు, వబిలిశెట్టి రంగారావు, శ్రీకాంత్, పత్రిపాటి పుల్లారావు, సంకా గోపి, గూడూరి బాల మురళి, చెక్క శ్రీనివాస్, చల్లగాండ్ల వెంకటేశ్వరావు, లక్ష్మణ్, అరసవల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఓడలరేవులో కేంద్రీయ విద్యాలయల నిర్మాణం

**- భూసేకరణకు 3.30 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం- అమలాపురం ఎంపి గంటి హరీష్ బాలయోగి**



**అమలాపురం, జూలై 12,(తెలుగు రాష్ట్రం విలేఖరి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయ నిర్మాణం కోసం 7.50 ఎకరాల భూసేకరణ చేసేందుకు రూ.3.30 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా కోనసీమ వాసులు ఎదురుచూస్తున్న కేంద్రీయ విద్యాలయ కల సాకారం చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు హరీష్ ధన్యవాదాలు తెలిపారు. ఇది కొంతకాలంగా కోనసీమ ప్రజలు ఎదురుచూస్తున్న ఆశయానికి దారిచూపుతుందన్నారు. మన ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలు, వ్యవసాయ కార్మికులు, ఓఎన్జీసీ తదితర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలకు స్థానికంగా ఉన్నతమైన సిబిఎస్సి విద్యను అందించే అవకాశం కల్పిస్తుందని హరీష్ అన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ఒడలరేవు గ్రామంలో కేంద్రీయ విద్యాలయాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ హరీష్ బాలయోగి అన్నారు.

# అర్చకులు శ్రీనివాస్ ను సత్కరించిన మహిళా సంఘం సభ్యులు



**భీమవరం జూలై 12, (తెలుగు రాష్ట్రం విలేఖరి) :** గురు పౌర్ణమిని పురస్కరించుకుని మెంటే వారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో అర్చకులు కొమ్ము శ్రీనివాస్ ను బాలత్రిపుర సుందరి మహిళ సేవా సంఘం సభ్యులు సత్కరించారు. శ్రీనివాస్ కు శాలువ కప్పి సత్కరించి మాట్లాడారు. గత 4 ఏళు ్లగా శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానం అర్చకులుగా శ్రీనివాస్ అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు.

## కామవరపుకోట ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామవరపుకోట, జులై 12(తెలుగు రాష్ట్రం విలేఖరి) :** కామవరపుకోట మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం మండల విలేకర్లు ఎన్నుకున్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశం గౌరవ అధ్యక్షులు టీవీఎస్ రాజు అధ్యక్షతన జరిగింది. కామవరపుకోట ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా వీరమల్ల మధుసూధన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా దాసి భూషణం, కోశాధికారిగా వుయ్యూరు శుభాష్, సహాయ కార్యదర్శి ఇమ్మడి స్వామి, సహాయ కోశాధికారిగా మానుకొండ మాణిక్యాలరావును ఎన్నుకున్నారు. టీవీఎస్ రాజు మాట్లాడుతూ నూతన కార్యవర్గం మండల ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలుస్తూ ప్రజాసమస్యలను వెలికితీస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. నూనత అధ్యక్షుడు వీరమల్ల మధు మాట్లాడుతూ మండల విలేకర్లు అందరూ ఐక్యతతో ఉండాలని.. ప్రజా వార్తలతో ప్రజల అభిమానం చూరగొనాలని తెలిపారు. సమావేశంలో టీవీఎస్. రాజు, వైవీఎస్. రామచంద్రరావు, ఎన్. లక్ష్మయ్య, ఎం.వేణు, ఉస్సే లక్ష్మీనారాయణ, కడిపి పాపారావు, ఆర్. సత్యనారాయణ, ఓ అభిషేక్ పాల్గొన్నారు.

## డ్రోన్ ఆపరేటర్ శిక్షణతో యువతకు ఉపాధి -ఎమ్మెల్యే అమిలినేని



**కళ్యాణదుర్గం, జూలై 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విప్లవత్మక మార్పుల్లో భాగంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక నిలవరుచుకుని మరింత మెరుగైన దిగుబడులు సాధించేందుకు డ్రోన్ వినియోగంలోకి తీసుకువచ్చారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. వర్లి గ్రామంలో గత నెల రోజులుగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో కంపెనీ వారు ఉచితంగా యువతకు డ్రోన్ ఆపరేటింగ్ నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు నేడు సర్టిఫికెట్లను అందజేశారు. పొలంలో మందు ఎలా స్ప్రే చేయవచ్చు తద్వారా, సమయం, మందు ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలకు 18000 నుంచి 40,000 వరకు వేతనాలు వారి అనుభవం బట్టి ఇస్తారని తెలిపారు. తర్వాత రెండవ బ్యాచ్ మొదలవుతుందని యువతకు మరింత మెరుగైన శిక్షణ తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు.

## శబరి గోదావరి నదుల విపత్తులపై ఎన్.డి.ఆర్.ఎఫ్ అవగాహన సదస్సు



**వి ఆర్ పురం, జులై 12 (తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా వి ఆర్ పురం మండల కేంద్రంలోని ధార్మతల్లిగూడెం గ్రామంలో ఎన్డీఆర్ఎఫ్, ఇన్స్పెక్టర్ రిషి కుమార్ ఆధ్వర్యంలో రాబోయే శబరి గోదావరి వరదల గురించి పకృతి విపత్తుల శాఖ వారు ఇరవై మంది ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని వరదల నిమిత్తం మండలంలో పంపించడం జరిగింది. శాఖ వారు మాట్లాడుతూ వరదల వలన ప్రమాదం సంభవించినప్పుడు ప్రజలు ధైర్యంగా అవరోధాలను ఎలా ఎదుర్కోవాలని ఒక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ప్రజలు వరదల సమయం లో అప్రమత్తం గా ఉండి అధికారులకు సహాయక సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సోడే నరసమ్మ , ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, తహసీల్దార్ సరస్వతి, అగ్నిమాపక సిబ్బంది, వీఆర్వో, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వై సత్య కుమార్ ను కలిసిన పేట బిజెపి నేతలు



**నాయుడుపేట, జూలై12 (తెలుగురాష్ట్రం విలేకరి):** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ ను నాయుడుపేట పట్టణానికి చెందిన బిజెపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ధర్మవరం పోలీస్ గెస్ట్ హౌస్ లో ఉన్న మంత్రి సత్య కుమార్ ను బిజెపి ఎస్సీ సెల్ మాజీ కార్యదర్శి బొల్లకాయల విజయభాస్కర్, జిల్లా బీజేపీ మాజీ కార్యదర్శి, నాయుడుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆశా చెంచు కృష్ణయ్య, మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పోలు సుబ్రహ్మణ్యం, బిజెపి నాయకులు పుట్టు వీరయ్య లు మంత్రికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెళ్లకూరు మండలం జీలపాటూరు గ్రామానికి చెందిన 6 లైన్ల రహదారి నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని మంత్రికి వినత పత్రం అందజేశారు. అందుకు స్పందించిన మంత్రి సత్య కుమార్ తిరుపతి జిల్లా కలెక్టర్ తో చర్చించి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు పేట బిజెపి నేతలు తెలియజేశారు.

## సాధారణ తనికీలలో భాగంగా కోర్టుకు విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**జగ్గయ్యపేట, జూల్కై 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** కృష్ణాజిల్లాలో గల కోర్టుల పనితీరు, సబ్ జైళ్ల నిర్వహణ తనికీలలో భాగంగా శనివారం కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి జగ్గయ్యపేట కోర్ట్ ప్రాంగణం మరియు సబ్ జైలు ను సందర్శించారు. సంబంధిత సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. ఈ క్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు మంజురూ దశలో వున్న సబ్ కోర్ట్ దస్త్రంపై త్వరితగతిన నివేదికను హైకోర్టు వారికి అందజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తల గోపి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.వి. రామకృష్ణయ్య, నందిగామ న్యాయమూర్తి షేక్ రియాజ్, జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, బార్ అసోసియేషన్ వెల్ఫేర్ వింగ్ పర్యవేక్షకుడు గండికోట శ్రావణ్ కుమార్, దాసరి నాగేశ్వరావు, దామల సంతోష్, కారుపాటి వీరాస్వామి, డి. రత్నబాబు, మన్నెం మురళి తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

### -అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, జూలై 12 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ములకల్లంక గ్రామంలో గోదావరి వరద నీరు పెరగడంతో శనివారం రాజానగరంనియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ములకల్లంక గ్రామంలో పర్యటించి వరద ఉధృతిని పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా చేపట్టవలసిన చర్యలను తక్షణమే ప్రారంభించాలని, పునరావాస కేంద్రాలను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలనిఆదేశించారు. అధికారులతో పాటు ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటిపూడిసత్యనారాయణ, సర్పంచ్ గోవింద రాజు, పెండ్యాల స్వామి, పెండ్యాల సర్వారాయుడు, తూము సత్యనారాయణ, సీతానగరం మండల కన్వీనర్ మట్ట వెంకటేశ్వరరావు, దాసరి రమేష్ , గెడ్డం త్రిమూర్తులు, గోకాడ సూర్యావతి, రుద్రం నాగు, కలవల సురేష్, పెంటపాటి శివ, పోలిన కృష్ణ, పెండ్యాల హసీన్ బాబు, పోలిన పృథ్వి, పోలిన త్రిమూర్తులు, గట్టి సత్యనారాయణ, ప్రగడ శ్రీను, తూముల రాజు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్



**వి ఆర్ పురం, జులై 12 (తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామ రాజు జిల్లా కూనవరం మండలంలోని కోతుల గుట్ట గ్రామంలో స్వతంత్ర పోరాట యోధుడు ఆదివాసీల ముద్దుబిడ్డ కొమరం భీం విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని అదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ అన్నారు. ఆదివాసీల మనుగడకు పోరాటాలకు ఆయన ఓ మూల స్తంభం అని అటువంటి మహానుభావుడు విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరికాదని ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులను గుర్తించి వారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ కాలంలో ఆదివాసీల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి మా ఆదివాసుల గుండెల్లో నిలిచిన వారి విగ్రహాలను ధ్వంసం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

## కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

### -అంతర్వేదిపాలెంలో సుపరిపాలనలో తొలిఅడుగు





**సఖినేటిపల్లి, జులై 12(తెలుగురాష్ట్రం విలేకరి):** కూటమి ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరుగుతున్నాయని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో వివిధ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, సతీష్ బాబు టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే వృద్ధులకు పెన్షన్ రూ. 3 వేల నుండి రూ. 4 వేలకు పెంచారని తెలిపారు. తల్లికి వందనం క్రింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి రూ. 15 వేలు అందించామని చెప్పారు. మహిళలకు దీపం -2 పథకం వెంటనే అమలు చేశామని చెప్పారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని తెలిపారు. ఆగస్ట్ 15 నుండి మహిళలకు ఉచిత బస్ పథకం అమలులోకి వస్తుందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తాడి సత్యనారాయణ, అంతర్వేదిపాలెం పుల్లయ్య, బత్తిన గంగాధర్, సలాది దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

### - కాకినాడ ఘటనపై హెూంమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలి .. వైఎస్సార్ సిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి



**భీమవరం జూలై 12, (తెలుగురాష్ట్రం విలేకరి):** కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళలకు రక్షణ భద్రత లేకుండా పోయిందని వైఎస్సార్ సిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు కోడె విజయలక్ష్మి మండిపడ్డారు. శనివారం భీమవరంలో జరిగిన మహిళా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాకినాడ రంగరాయ కళాశాల పారా మెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై అధికారులందరూ పొంతన లేని సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగినులు బయటకు చెప్పలేక వేధింపులు తట్టుకుని వేదన అనుభవిస్తున్నారన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితులకు న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హెూంమంత్రి చర్యలు తీసుకోవాలని, బాధ్యులైన అధికారులపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన రాష్ట్రంలో జరిగిన కీచక పర్వమని మండిపడ్డారు. ల్యాబ్ అసిస్టెంట్ కల్యాణ్ చక్రవర్తి మహిళల శరీర ఫోటోలు తీసి పంపడం అత్యంత దారుణమన్నారు. దీన్ని అడ్డం పెట్టకని నెల రోజులకుపైగా వారిని వేధింపులకు గురి చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డారని మండిపడ్డారు. మహిళలు మీద చెయ్యి వేస్తే తాటా తీస్తానన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఏమయ్యారని ప్రశ్నించారు. 50 మంది మహిళలను నెల రోజుల నుంచి వేధిస్తే ఏమి చర్యలు తీసుకున్నారని అన్నారు. రాష్ట్రంలో మహిళల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేకుంటే రానున్న రోజుల్లో మహిళ లోకం ఉద్యమం తప్పదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలపై అధిక భారాలను మోపుతుందని, గ్యాస్ పై ఆనందంగా రూ 50 పెంచిందని, సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేయడం లేదని విజయలక్ష్మి విమర్శించారు. కార్యక్రమంలో గిడుతులూరి రత్నం, బోగిరెడ్డి మంజుల, కే విజయలక్ష్మి, కోడె భారతి పాల్గొన్నారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## జూలై 14న టిడిపి మండల అధ్యక్ష ఎన్నికలు



**రాజవొమ్మంగి, జూలై 12 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నియోజకవర్గ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, మండల పార్టీ నాయకులతో పార్టీ బలోపేతానికి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందేలా చూడాలని అన్నారు. అదేవిధంగా పార్టీ మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ఎన్నికలు ఈనెల 14వ తేదీన టీడీపీ పార్టీకార్యాలయంలో జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణ్ రావు, టిడిపి మండల అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు ఘనజాల తాతారావు, రెడ్డ రమణ, ముప్పన డెంబకేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## రామానాయుడుని కలిసి శాశ్వత ఇళ్ల పట్టాలు అడిగిన రవి కొండపల్లి



**టీ.నర్సాపురం జులై 12 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** ఎర్రచెరువులో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ కల్పించండని జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవి కొండపల్లి వినతిపత్రం సమర్పించారు. పాలకొల్లు ఆయన క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసిన కొండపల్లి రవి 60 సంవత్సరాలుగా ఎర్రచెరువు ప్రాంతంలో 100 కుటుంబాలపైన నివాసం వుంటున్నారని వారికి ప్రభుత్వం పక్కా గృహాలు కూడా మంజూరు చేసిందని వీరికి ఇంటిపన్నులు, కొళాయిబిల్లులు, కరెంటు బిల్లులు కడుతున్నారని గతంలో కొంతమంది అధికారులు వేరే సర్వే నెంబర్ వేసి తాత్కాలికంగా కొంతమందికి పట్టాలు అందజేసారని కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కొత్త గృహాల నిర్మాణం కోసం అన్లైన్ చేయగా పట్టాలు లేని కారణంగా అన్లైన్ అవడం లేదని కావున గత ఎన్నో సంవత్సరాల తరబడి ఇక్కడే నివాసం వుంటున్న వారికి శాశ్వతంగా పట్టాలు మంజూరు చేయాలని ఈ చెరువు వలన ఎవరికి ఏలాంటి ఇబ్బందులు లేవని అనుమతులు ఇవ్వాలని కోరగా మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేసారు.

## ద్విచక్ర వాహనం ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలు



**రాజవొమ్మంగి, జులై 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** మండలంలోని ఒట్టిగడ్డ గ్రామం యర్రంపాడు జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై వస్తున్న ముగ్గురు యువకులు గాయపడ్డారు. రంపచోడవరం నుంచి పాడేరు వస్తున్న ఏపీ 35 జెడ్ 0090 నెంబరు గల బస్సు దాకరాయి గ్రామం నుంచి వట్టిగడ్డ గ్రామానికి కూలీ పనుల నిమిత్తం వస్తున్న ఏపీ 39 డబ్ల్యు 0352 నెంబరు గల ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది.ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న కొర్ర లోవరాజు పాంగి సురేష్ మర్రి అచ్చి బాబు ఈ ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వెళు తున్న స్థానికులైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాకిరెడ్డి లోవరాజు పల్లి నానాజీ, విసంశెట్టి రమణ ఆవు గడ్డ రమణ ఈ సంఘటన చూసి వెంటనే స్పందించి అంబులెన్స్ కి ఫోన్ చేయగా ప్రమాద స్థలానికి వచ్చి గాయపడిన యువకులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ప్రదమచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ కి రిఫర్ చేసినట్లుగా వైద్యులు క్రాంతి తెలిపారు.బస్సును స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న గ్రామాల మధ్యలో బార్గెట్స్ పెట్టడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత




**రాజవొమ్మంగి, జూలై 12 (తెలుగురాష్ట్రం విలేఖరి):** స్థానిక ఎమ్మార్వో అల్లు సత్యనారాయణ నేతృత్వంలో పేదలకు చెందాల్సిన 154 కేజీల రేషన్ బియ్యం నిల్వ ఉంచిన ప్రదేశంలో స్వాధీనం చేసుకున్నారు బియ్యం తరలించడానికి సిద్ధంగా నిల్వ ఉంచిన స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది తనిఖీ చేశారు ఈ ఘటనపై సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. దీనిపై ఎమ్మార్వో అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## వరద సహాయక చర్యలు పరిశీలించిన ఐటీడీఏ పిఓ భరత్



**వి ఆర్ పురం, జులై 12(తెలుగు రాష్ట్రం విలేఖరి):** మండలాల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారిపై నీరు చేరింది. శనివారం మధ్యాహ్నం నాటికి చింతరేగుపల్లి కన్నాయిగూడెం రోడ్డుపైకి నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. పలు గ్రామాలకు సత్సంబంధాలు తెగిపోయాయి. ప్రతి యెడు వచ్చే వరదల కారణంగా ముంపు మండలాల్లోని అనేక గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా చింతూరు ఐటీడీఏ పీవో భరత్ శనివారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న రిహాబిటేషన్ సెంటర్లను అయన స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సరస్వతి, ఎస్సై సంతోష్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ పుల్లయ్య, స్వచంద సేవా సంస్థ అధినేత ఉండవల్లి గాంధీ బాబు, జిసిసి మేనేజర్, ఆర్ డబ్ల్యు ఎఇ, రేఖపల్లి సెక్రెటరీ ప్రభుత్వ వైద్యులు అనిల్, వెలుగు, పోలీసు, రెవిన్యూ, సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి 7,788 క్యూసెక్కుల జలాలు విడుదల



**పోలవరం, జూలై 12 (తెలుగు రాష్ట్రం విలేకరి):** పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుండి 7,7 88 క్యూసెక్కులజలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేసినట్లు ఈఈ యేసుబాబు శనివారం తెలిపారు. గోదావరి నీటిమట్టం 18 మీటర్లకు పైబడిఉండడంతో 22 మోటార్లు 22 పంపుల ద్వారా నీటి విడుదల చేసినట్లు తెలిపారు. కృష్ణా ఉమ్మడి పశ్చిమ డెల్టాల సాగునీటి అవసరాల రీత్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మోటార్లు, పంపుల సంఖ్య పెంచామన్నారు.

## హాస్పటల్లో ఉన్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



**చింతలపూడి, జూలై 12 (తెలుగురాష్ట్రం విలేకరి):** చింతలపూడి మండలం ప్రగడవరం టీడీపీ నాయకులు మానేపల్లి.రాజారావు కుమారుడు విజయవాడ మణిపాల్ హాస్పిటల్ లో ఆపరేషన్ జరగగా శనివారం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ విజయవాడ మణిపాల్ హాస్పిటల్ కీ వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శి దైర్యం చెప్పారు.అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వారిని పరామర్శించడంతో ఆ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## వరద నీటి మధ్య పట్టిసీమ శివక్షేత్రం



**పోలవరం, జూలై 12(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరంలో గోదావరి వరద జలాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం సాయంత్రానికి గోదావరి నీటిమట్టం ఉధృతంగా పెరిగింది.ఎగువ రాష్ట్రాల నుండి వస్తున్న వరద జలాలతో గోదావరిలో నీటిమట్టం శర వేగంగా పెరుగుతూ వస్తుంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 41.30 అడుగులకు చేరుకుని మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్వేలోకి చేరుకున్న 6,98,782 క్యూసెక్కుల అదనపు జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు.ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 31.200 మీటర్లు, దిగువన 22,360 మీటర్ల నీటిమట్టం నమోదయ్యింది. పట్టిసీమ శివక్షేత్రం చుట్టూ వరద జలాలు చుట్టుముట్టాయి, గోదావరి లంక భూములు నీటమునిగాయి. గండిపోశమ్మ ఆలయం నీటమునగడంతో ఆలయానికి రాక పోకలను అధికారులు నిలిపివేశారు.

## వైసిపి జిల్లా కార్యదర్శి రామకృష్ణను సత్కరించిన రమణారావు



**అల్లవరం, జూలై 12 (తెలుగు రాష్ట్రం విలేకరి):** మండలానికి చెందిన చింతా రామకృష్ణను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది. జిల్లా కార్యదర్శిగా నియమితులైన రామకృష్ణ ను శనివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అభినందించి సత్కరించారు. రామకృష్ణ ను దుశ్శాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు పదవి ద్వారా పార్టీ బలోపేతానికి కృషిచేసి సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కష్టపడి పని చేయాలని రమణారావు సూచించారు.

## హైమా నేత్రాలయం వారి ఉచిత కంటి వైద్య శిబిరం



**రౌతులపూడి, జూలై 12. (తెలుగు రాష్ట్రం విలేకరి):** రాజవరం గ్రామంలో హైమ నేత్రాలయం వారి సహకారంతో లాలం వెంకటరమణ మాస్టారు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలసి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాజవరం గ్రామంతో పాటు గంగవరం, దిగివసివాడ, వెంకటాపురం పరిసర గ్రామాల నుండి వచ్చినవారికి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు కళ్ళజోళ్ళు అందజేశారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వెంకటరమణ మాస్టారు గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు లాలం కృష్ణవేణి, ఎంపిటిసి నాని, చింతకాయల నాగరాజు, ఈగల సత్తిబాబు, చిట్టి అబ్బాయి, దార్ల అప్పారావు, రుత్తల రాజబాబు, టిడిపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఇంగ్లండ్‌లో గంభీర్ షాకింగ్ డెసిషన్..

## ఇకపై ఆ ముగ్గురికి నో ఛాన్స్



**భారత్, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..**

భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లోని మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టులోని సీనియర్ ఆటగాళ్లకు జట్టులో స్థానం కల్పించాడు. కానీ, ఈ ఆటగాళ్లు తమ ప్రదర్శనతో ఎంతో నిరాశపరిచారు.

టీమిండియా, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..

### 1. శార్దుల్ ఠాకూర్:



టీమిండియా ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ చివరిసారిగా 2023 సంవత్సరంలో టెస్టుల్లో ఆడే అవకాశం పొందాడు. అప్పటి నుంచి అతను నిరంతరం జట్టుకు దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు అతనికి ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తిరిగి వచ్చే అవకాశం లభించింది. లీడ్స్ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్‌కు ఆడే అవకాశం లభించింది. అక్కడ అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయడంలో విజయం సాధించాడు. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇప్పుడు సిరీస్ చివరి మ్యాచ్‌లో ఓవల్ మైదానంలో అతనికి అవకాశం లభించకపోతే, టెస్ట్‌లలో 33 ఏళ్ల ఆటగాడి కెరీర్ ముగిసిపోవచ్చు. శార్దూల్ ఇప్పటివరకు టీమిండియా తరపున 12 టెస్ట్ మ్యాచ్‌ల్లో 336 పరుగులు, 33 వికెట్లు పడగొట్టాడు.

### 2. కరుణ్ నాయర్:



భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు.

### 3. రవీంద్ర జడేజా:



టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇంగ్లాండ్‌పై అనుకున్నంతగా రాణించలేకపోతున్నాడు. లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ రెండింటిలోనూ జడేజా ఒక్కో వికెట్ పడగొట్టాడు. లీడ్స్ మైదానంలో అతను బ్యాట్‌తో రాణించలేకపోయాడు. అయితే, అతను ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు చేశాడు. కానీ, ఓవల్‌లో అతను బాగా రాణించలేకపోతే, ఆ ఆటగాడికి మళ్లీ జట్టులో అవకాశం లభించడం కష్టమే అనిపిస్తుంది. అతను టీమిండియా తరపున 82 మ్యాచ్‌ల్లో 325 వికెట్లు పడగొట్టాడు. 3564 పరుగులు చేశాడు. ఈ కాలంలో 4 సెంచరీలు, 24 అర్థ సెంచరీలు చేశాడు.

# 5 బంతుల్లో 5 వికెట్లు.. కట్‌చేస్తే..

## వేలంలో కోట్లు కుమ్మరించేందుకు ధోని రెడీ..

**ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో మహేంద్ర సింగ్ ధోని ఒకరు. అతని కెప్టెన్సీలో, చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెలుచుకుంది. ఈ సమయంలో, ధోని చాలా మంది యువ ఆటగాళ్ల కెరీర్‌లను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. అదే సమయంలో, రాబోయే సీజన్‌కు ముందు, జస్ప్రీత్ బుమ్రా వంటి వికెట్లు తీయడంలో నైపుణ్యం కలిగిన బలమైన బౌలర్‌ను కనుగొన్నాడు.**



ఇటీవల, 26 ఏళ్ల యువ ఆటగాడు ప్రాణాంతకంగా బౌలింగ్ చేసి 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టాడు. ఇటువంటి పరిస్థితిలో చెన్నై కెప్టెన్ ఎంఎస్ ధోని మెగా వేలంలో ఈ డేంజరస్ బౌలర్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

### వేలంలో కొనాలనే ప్లాన్..

18వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) ఊహించిన దానికంటే దారుణంగా విఫలమైంది. 5 సార్లు %ఖూా% ఛాంపియన్‌గా నిలిచిన జట్టు 14 మ్యాచ్‌ల్లో 10 ఓడి 8 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అత్యంత దారుణంగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో, మెగా వేలంలో పేలవంగా ప్రదర్శన ఇచ్చిన ఆటగాళ్ల స్థానంలో ఫ్రాంచైజ్ కొత్త ఆటగాళ్లను ఎంపిక చేసుకోవచ్చు.

ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించిన తర్వాత, మహేంద్ర సింగ్ ధోని (%మీా ఇష్టశీఅఱ%) వేలంలో కొత్త జట్టును ఏర్పాటు చేయాలని ప్లాన్ చేయాలనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. చెన్నై వేలంలో కొత్త ఆటగాళ్లను తనలోకి చేర్చుకోగలదని అతని మాటల నుంచి స్పష్టమవుతుంది. ఇటువంటి పరిస్థితిలో, 26 ఏళ్ల బలమైన ఆటగాడిని జట్టులో చేర్చుకోవడానికి ధోని ఫ్రాంచైజీతో చర్చించవచ్చు.

### బుమ్రా లాంటి డేంజరస్ బౌలర్‌పై కన్ను..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ గత సంవత్సరం పేలవమైన ప్రదర్శనను మరచిపోయి ముందుకు సాగాలని కోరుకుంటుంది. ఈ డిసెంబర్‌లో జరగనున్న వేలానికి ముందు, %ఖూా% ఫ్రాంచైజీ ప్రపంచవ్యాప్తంగా ఆడుతున్న ఆటగాళ్లపై నిఘా ఉంచుతుంది.

మరోవైపు, ఐర్లాండ్‌కు చెందిన 26 ఏళ్ల ఈ బౌలర్ తన ప్రాణాంతక బౌలింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. కర్టిస్ కాంఫర్ బుమ్రా లాగా బౌలింగ్‌తో పాటు బ్యాటింగ్‌లో కూడా వికెట్లు తీయడంలో నిష్ణాతుడు. చెన్నై ఈ ఆటగాడిని కొనుగోలు చేయడంలో విజయవంతమైతే, వారి బౌలింగ్ విభాగం మునుపటి కంటే చాలా బలంగా మారవచ్చు.

### 5 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టిన కర్టిస్ కాంఫర్..

టీ20 ఫార్మాట్‌లో బ్యాట్స్‌మెన్‌దే పైచేయి. కానీ, ఒక బౌలర్ 5 బంతుల్లో 5 వికెట్లు తీసి విధ్వంసం సృష్టించాడని మీకు తెలుసా. ఇంటర్-ప్రావిన్షియల్ %ు%20 ట్రోఫీలో మున్స్టర్ రెడ్స్ వర్సెస్ నార్త్ వెస్ట్ వారియర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో, మున్స్టర్ రెడ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఐర్లాండ్‌కు చెందిన కర్టిస్ కాంఫర్ 5 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. అయితే, దీనికి ముందు, లసిత్ మలింగ, రషీద్ ఖాన్ క్రికెట్‌లో ఒకే ఓవర్‌లో 4 వికెట్లు తీసిన ఘనతను సాధించారు.

### కర్టిస్ కాంఫర్ అంతర్జాతీయ కెరీర్..

కర్టిస్ కాంఫర్ అంతర్జాతీయ కెరీర్ గురించి మాట్లాడుకుంటే, అతను 7 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అతను 14 ఇన్నింగ్స్‌లలో 342 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 1 సెంచరీ, 6 వికెట్లు తీసుకున్నాడు. అతను 43 వన్డే మ్యాచ్‌లలో 1113 పరుగులు, 32 వికెట్లు తీయడంలో విజయం సాధించాడు. అతను ఐర్లాండ్ తరపున 61 మ్యాచ్‌లు ఆడాడు. దీనిలో అతను 3 హాఫ్ సెంచరీల సహాయంతో 924 పరుగులు చేశాడు. బౌలింగ్‌లో 31 వికెట్లు తీసుకున్నాడు.

# జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు: సిరాజ్



లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ రెండు వికెట్లు తీశాడు. ఈసందర్భంగా పోర్చుగల్ ఫుట్‌బాల్ ఆటగాడు డియోగో జోటాకు అంకితమిస్తున్నట్లు హావభావాలు ప్రదర్శించిన సంగతి తెలిసిందే. దానిపై ఇప్పటికే సిరాజ్ స్పందించాడు. దానికి కారణాలేంటో తాజాగా బీసీసీఐ షేర్ చేసిన ఓ వీడియోలో వెల్లడించాడు. "గత మ్యాచ్ సమయంలో డియోగో జోటా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు విడిచినట్లు తెలిసింది. నేను పోర్చుగల్ జట్టు అభిమానిని. అక్కడ క్రిస్టియానో రొనాల్డో ఉన్నాడు. దీంతో నేను కాస్త భావోద్వేగానికి గురయ్యా. జీవితం అంచనాలకు అందనిది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. చాలా వాటి గురించి ఫైట్ చేస్తాం. కానీ, రేపు ఏమవుతుందో ఎవరికీ తెలియదు. లైఫ్‌కు ఎప్పుడూ గ్యారంటీ ఉండదు. నేను రోడ్డు ప్రమాదం గురించి వినగానే షాక్‌కు గురయ్యా. దీంతో లార్డ్స్‌లో వికెట్లు తీసిన తర్వాత అలా అంకితం ఇచ్చా" అని వీడియోలో సిరాజ్ పేర్కొన్నాడు. జులై 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో డియోగోతోపాటు అతడి సోదరుడు కూడా ప్రాణాలు కోల్పోయారు.

# "ఆ సమయంలో భార్య ఫోన్ చేసినా లిఫ్ట్ చేయను"..

## ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బుమ్రా ట్రోలింగ్ మామూలుగా లేదుగా..



**కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు.**

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో తన అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసిన భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా, మైదానం బయట కూడా తన చమత్కారంతో వార్తల్లో నిలిచాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతను చేసిన ఒక సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

### నవ్వులు పూయించిన ఘటన..

లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో రోజు ఆట ముగిసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. విలేకరులు అడుగుతున్న ప్రశ్నలకు సీరియస్‌గా సమాధానాలు ఇస్తున్న సమయంలో, అక్కడే ఉన్న ఒక విలేకరి ఫోన్ రింగ్ అవ్వడం మొదలైంది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి అటువైపు మళ్లింది. ఆ సమయంలో బుమ్రా ఏమాత్రం తడుముకోకుండా, "ఎవరి భార్యో కాల్ చేస్తోంది. నేను మాత్రం ఫోన్ తీయను" అని నవ్వుతూ చమత్కరించాడు. అతని ఆకస్మిక స్పందనకు, చమత్కారానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా నవ్వేశారు. ఈ సరదా సన్నివేశానికి సంబంధించిన వీడియో క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు బుమ్రా సమయస్ఫూర్తిని, హాస్య చతురతను ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఒకవైపు తన పదునైన బంతులతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తూనే, మరోవైపు ఇలాంటి సరదా సంఘటనలతో అభిమానులను అలరించడం బుమ్రాకే చెల్లింది. ఈ సంఘటనతో "సీరియస్ బౌలర్" వెనుక ఒక "సరదా మనిషి" కూడా ఉన్నాడని మరోసారి నిరూపితమైంది.

# స్ట్రీట్ క్రికెట్‌కు కూడా సరిపోడేమో..

## బెస్ట్ ఫ్రెండ్ అని ఛాన్స్ ఇస్తే గిల్‌కే వెన్నుపోటు పొడిచాడు




**లార్డ్స్ మైదానంలో భారత్ ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన ఓ ప్లేయర్‌కు ఛాన్సిచ్చాడు.**

భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కూడా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తనకు ఇష్టమైన ఆటగాడికి జట్టులో స్థానం కల్పించాడు. ఈ ఆటగాడి ప్రదర్శన చూసిన తర్వాత, ఆ ఆటగాడికి టీం ఇండియాలో అవకాశం రావడం కష్టమని తెలుస్తోంది. కానీ, ఇలాంటి పేవలమైన ఫాం తర్వాత కూడా ఆ ప్లేయర్ టీం ఇండియా ప్లేయింగ్-11లో ఆడే అవకాశం పొందుతున్నాడు. కెప్టెన్ గిల్ అతనికి నిరంతరం తన జట్టులో అవకాశం ఇస్తున్నాడు.

లార్డ్స్ మైదానంలో భారత్ ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్-11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో నిరంతర అవకాశాలు అందిస్తున్నాడు. కానీ, అతని ప్రదర్శనపై నిరంతరం ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతనికి బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అవకాశం లభించింది. కానీ, అతను రెండింటిలోనూ అద్భుతంగా రాణించలేకపోయాడు.

### ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో సుందర్ ప్రదర్శన ఎలా ఉంది?

ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో టీం ఇండియా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్-11లో స్థానం కల్పించాడు. కానీ, అతను బ్యాటింగ్, బంతితో బాగా రాణించలేకపోయాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 12 నాటౌట్‌గా నిలిచాడు. ఈ సంవత్సరం ఐపీఎల్‌లో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్‌లో అతను సభ్యుడిగా ఉన్నాడు. ఈ ఆటగాడు 6 మ్యాచ్‌ల్లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసుకొని 133 పరుగులు మాత్రమే చేశాడు.

### ఆ ఆటగాడి కెరీర్ ఎలా ఉంది?

వాషింగ్టన్ సుందర్ కెరీర్ గురించి చెప్పాలంటే, అతనికి మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం లభించింది. ఇప్పటివరకు, అతను టీం ఇండియా తరపున 10 టెస్టులు, 23 వన్డేలు, 54 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో 26 వికెట్లు, వన్డేలలో 24, టీ20లలో 48 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో టెస్టులలో 523 పరుగులు, వన్డేలలో 329, టీ20లలో 193 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతనికి ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను ఐపీఎల్‌లో 511 పరుగులు, 39 వికెట్లు పడగొట్టాడు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

ఫొటో క్లిక్

## కయాదు లోహర్





# అందుకే ఎస్ఎస్ఎంబీ29 చేయట్లేదు

అయితే ఇప్పుడు ఇందులో ఓ కాంబినేషన్ ఇప్పుడు కలిసి సినిమా చేయడం లేదు. వారే రాజమౌళి- సెంథిల్ కుమార్.ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు ఆడియన్స్ అలవాటు పడిపోయారు. కొంతమందికి ఎక్కడో సింక్ కుదరడం వల్ల వారి కాంబినేషన్ లో వచ్చే సినిమాల ఫలితాలు కూడా చాలా అద్భుతంగా ఉంటాయి. అలాంటి కాంబినేషన్స్ టాలీవుడ్ లో కొన్ని ఉన్నాయి. అందులో సుకుమార్- దేవీ శ్రీ ప్రసాద్ కాంబినేషన్, రాజమౌళి- సెంథిల్ కాంబినేషన్, సుకుమార్- చంద్రబోస్ కాంబినేషన్, రాజమౌళి- కీరవాణి ఇలా చాలానే ఉన్నాయి.తాము రాసుకున్న స్క్రిప్ట్ ను వాళ్లైతేనే తమకంటే బాగా అర్థం చేసుకుని మంచి అవుట్‌పుట్ ఇవ్వగలరని సదరు డైరెక్టర్లు కూడా చెప్పిన సందర్భాలున్నాయి. దీంతో ఆడియన్స్ కూడా వారి కాంబోకు అలవాటు పడిపోయారు. అయితే ఇప్పుడు ఇందులో ఓ కాంబినేషన్ ఇప్పుడు కలిసి సినిమా చేయడం లేదు. వారే రాజమౌళి- సెంథిల్ కుమార్.రాజమౌళి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా చాలా వారకు సెంథిల్ వర్క్ చేశారు. ఇప్పటివరకు రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన రెండు సినిమాలకు తప్పించి మిగిలిన అన్ని సినిమాలకూ సెంథిలే సినిమాటోగ్రాఫర్ గా చేశారు. రాజమౌళి అనుకున్న కథను అనుకున్నట్టు స్క్రీన్ పై చూపించడంలో సెంథిల్ పాత్ర చాలానే ఉందని రాజమౌళి కూడా ఒప్పుకున్నారు.అలాంటి సెంథిల్ ను రాజమౌళి, ఎస్ఎస్ఎంబీ29 కోసం పక్కన పెట్టారు. ఇప్పుడు ఎస్ఎస్ఎంబీ29కు సెంథిల్ ప్లేస్ లో పీఎస్ వినోద్ ఆ బాధ్యతల్ని తీసుకున్నారు. దీంతో జక్కన్నకు, సెంథిల్ కు మధ్య ఏమైందని అందరూ అనుకుంటున్నారు. తాజాగా సెంథిల్ సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన జూనియర్ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన సెంథిల్ కు ఇదే ప్రశ్న ఎదురైంది.దానికి సెంథిల్ రెస్పాండ్ అయి ఆన్సరిచ్చారు. తనకు, రాజమౌళికి మధ్య ఎలాంటి ప్రాబ్లమ్స్ లేవని, గతంలో కూడా తాను ఉండగానే రాజమౌళి మర్యాద రామన్న, విక్రమార్కుడు సినిమాలను వేరే వారితో చేశారని, ఆ తర్వాత మళ్లీ కలిసి వర్క్ చేశామని, ఇప్పుడు కూడా ఎస్ఎస్ఎంబీ29 కు అలానే అవుతుందని, ఇద్దరం అనుకునే ఈ సినిమా చేయడం లేదని, ఈ సినిమా విషయంలో రాజమౌళి కొత్తగా ట్రై చేస్తున్నారని, కుదిరితే మళ్లీ ఫ్యూచర్ తో ఇద్దరం కలిసి సినిమాలు చేస్తామని సెంథిల్ తెలిపారు. అయితే సెంథిల్ చెప్పినట్టు రాజమౌళి విజువల్ పరంగా ఏదో కొత్తగా ప్రయత్నించడానికే సెంథిల్ ను కాకుండా వేరే వారిని తీసుకుని ఉండొచ్చని నెటిజన్లు కూడా భావిస్తున్నారు.

# భారీ ప్లాన్స్... అట్లీ ఇవి కూడా చేస్తాడా?

ప్రస్తుతం అల్లు అర్జున్‌తో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్న అట్లీ త్వరలోనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.సౌత్ స్టార్ దర్శకుల్లో రాజమౌళి తర్వాత ముందు వరుసలో అట్లీ ఉంటాడు అనడంలో సందేహం లేదు. ఆయన దర్శకత్వంలో వచ్చిన జవాన్ సినిమా వెయ్యి కోట్లకు మించి వసూళ్లు సాధించడంతో పాటు, బాలీవుడ్‌కి జీవం పోసినట్లుగా హిట్ అయింది. అందుకే అట్లీ దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు బాలీవుడ్ స్టార్స్ క్యూ కడుతున్నారు. అంతే కాకుండా సౌత్ స్టార్ హీరోలు, సూపర్ స్టార్‌లు సైతం ఈయన దర్శకత్వంలో సినిమాలు చేసేందుకు గాను ఆసక్తిగా ఉన్నారు. ఈ సమయంలో అట్లీ సౌత్‌లో సినిమాను మొదలు పెట్టాడు. అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో సినిమా కన్ఫర్మ్ అయింది. ఇప్పటికే 'AA22XA6' సినిమా షఊటింగ్ ప్రారంభం అయింది.ప్రస్తుతం అల్లు అర్జున్‌తో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్న అట్లీ త్వరలోనే మరో ప్రాజెక్ట్‌ను ప్రారంభించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ ప్రాజెక్ట్ సినిమా కాదని, అది ఒక యాడ్ ఫిల్మ్ అని తెలుస్తోంది. నిమిషం రెండు నిమిషాల నిడివితో కాకుండా దాదాపు అయిదు నిమిషాల నిడివి ఉండే విధంగా ఆ యాడ్ ఫిల్మ్ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు అధికారికంగా ఆ యాడ్ ఫిల్మ్ గురించి ఎలాంటి సమాచారం లేదు. కానీ ఆ యాడ్ ఫిల్మ్‌లో బాలీవుడ్ స్టార్ రణ్వీర్ సింగ్ కనిపించబోతున్నాడు. ఆయన ఈ యాడ్ కోసం యాక్షన్ సన్నివేశాల్లోనూ కనిపిస్తాడని, కామెడీ, యాక్షన్ ప్రధానంగా ఈ కమర్షియల్ యాడ్ ఫిల్మ్ ను అట్లీ రూపొందించబోతున్నాడట.రణ్వీర్ సింగ్‌తో పాటు ఈ యాడ్ ఫిల్మ్ లో కిస్సిక్ బ్యూటీ శ్రీలీల కనిపించబోతుంది. పుష్ప 2 సినిమాలోని ఆ ఐటెం సాంగ్ తర్వాత శ్రీలీల రేంజ్ అమాంతం పెరిగింది. అందుకే ఈ యాడ్‌లో రణ్వీర్ సింగ్‌కు జోడీగా శ్రీలీలను ఎంపిక చేశారని వార్తలు వస్తున్నాయి. రణ్వీర్ సింగ్, శ్రీలీల కాంబోలో షాట్స్ ఉంటాయి, ఒక యాడ్ ఫిల్మ్ కోసం ఇంత భారీ ప్లాన్స్ చేయడం ఇదే మొదటి సారి అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ యాడ్ ఫిల్మ్ లో ఈ మధ్య కాలంలో మోస్ట్ హ్యాపెనింగ్ స్టార్‌గా నిలిచిన బాబీ డియోల్ సైతం కనిపించబోతున్నాడు. ఈ మధ్య కాలంలో ఈయనకు స్టైలిష్ యాక్టర్, స్టైలిష్ విలన్ అనే పేర్లను అభిమానులు సోషల్ మీడియాలో పెట్టుకుని మాట్లాడుతున్న విషయం తెల్సిందే.ఇంత భారీ స్టార్ కాస్ట్ ఉండటంతో పాటు, ఇండియాస్ టాప్ దర్శకుల్లో ఒకరు అయిన అట్లీ ఈ యాడ్ ఫిల్మ్ కి డైరెక్షన్ చేస్తున్న నేపథ్యంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తక్కువ సమయంలోనే ఈ యాడ్ ఫిల్మ్ ను రూపొందించేందుకు గాను ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ ను చేస్తున్నారు. ప్రస్తుతం AA22XA6 షఊటింగ్‌లో ఉన్న అట్లీ అతి త్వరలోనే ఆ యాడ్ షఊటింగ్‌కు హాజరు కాబోతున్నాడు. వచ్చే నెలలో ప్రేక్షకులు ఆ యాడ్ ఫిల్మ్ ను టీవీల్లో చూసే అవకాశాలు ఉన్నాయి. రణ్వీర్ సింగ్ వంటి స్టార్‌తో శ్రీలీలకు నటించే అవకాశం దక్కడంతో ముందు ముందు హీరోయిన్‌గా బాలీవుడ్‌లో మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.



# స్టార్ డైరెక్టర్ తో భారీ బయోపిక్‌కు రంగం సిద్ధం

**కాగా అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో వచ్చిన మొహెంజోదారో, పానిపట్ సినిమాలు పీరియాడికల్ డ్రామాలుగానే తెరకెక్కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ను అందుకున్నాయి.** ప్రస్తుతం ఇండియన్ సినీ ఇండస్ట్రీలో హిస్టారికల్ సినిమాస్, బయోపిక్‌లపై మంచి క్రేజ్ ఉంది. అందులో భాగంగానే నిర్మాతలు మంచి కథలను ఎంచుకుని వాటిని సినిమాలుగా తీసి ఆడియన్స్ ను మెప్పించి క్యాష్ చేసుకుంటున్నారు. ఇప్పుడు ఇండియన్ సినిమాలో మరో బయోపిక్ రాబోతున్నట్టు తెలుస్తోంది. ఆ బయోపిక్ మరెవరిదో కాదు, విజయ నగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలుది.ప్రస్తుతం శ్రీ కృష్ణదేవరాయల చరిత్ర ఆధారంగా ఓ భారీ పాన్ ఇండియా సినిమా రాబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించనున్నారని అంటున్నారు. ఈ సినిమాకు లగాన్, స్వదేశ్, జోధా అక్బర్ లాంటి క్లాసిక్ సినిమాలను తెరకెక్కించిన బాలీవుడ్ డైరెక్టర్ అశుతోష్ గోవారికర్ దర్శకత్వం వహించనున్నారని టాక్ వినిపిస్తోంది.ఈ సినిమాను ప్రముఖ టాలీవుడ్ నిర్మాత విష్ణు వర్ధన్ ఇందూరి భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారట. ఇప్పటికే విష్ణు వర్ధన్ గతంలో ఎన్టీఆర్ బయోపిక్, జయలలిత బయోపిక్, కపిల్ దేవ్ బయోపిక్ ను భారీ బడ్జెట్ తో నిర్మించి మంచి అభిరుచి ఉన్న నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఏకంగా శ్రీ కృష్ణదేవరాయల బయోపిక్ ను నిర్మించి, అందరికీ ఆయన గొప్పదనాన్ని తెలియచేయాలని పూనుకున్నారని తెలుస్తోంది.కాగా అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో వచ్చిన మొహెంజోదారో, పానిపట్ సినిమాలు పీరియాడికల్ డ్రామాలుగానే తెరకెక్కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ ను అందుకున్నాయి. ఇప్పుడు ఆయన శ్రీ కృష్ణదేవరాయల బయోపిక్ ను తీయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై అందరూ ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమాలో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించనుండగా ఇండియన్ సినిమాలోని పలువురు నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యే ఛాన్సుంది. కాగా రిషబ్ శెట్టి ప్రస్తుతం కాంతార సీక్వెల్ తో పాటూ జై హనుమాన్ లో నటిస్తున్న సంగతి తెలిసిందే.




# నర్జిటిక్ స్టార్ పాటకు రాక్ స్టార్ వాయిస్!

సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ గురించి తెలియని వారుండరు. ప్రస్తుతం ఇండియాలో ఉన్న స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో అనిరుధ్ కూడా ఒకరు. చిన్న తనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మ్యూజిక్ డైరెక్టర్ గా తన సత్తా చాటారు అనిరుధ్. తన టాలెంట్ తో వచ్చి అవకాశాలను అందుకుంటూ సినిమా సినిమాకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ పోతున్నారు.ప్రస్తుతం అనిరుధ్ చేతిలో ఎన్నో భారీ ప్రాజెక్టులున్నాయి. కింగ్‌డమ్, మ్యాజిక్, కూలీ, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మదరాసీ, జన నాయగన్, ది ప్యారడైజ్, జైలర్2, కింగ్ లాంటి ఎన్నో క్రేజీ సినిమాలకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా బిజీగా ఉంటున్న అనిరుధ్, మరోవైపు సింగర్ గా కూడా పాటలు పాడటం, ఇంకోవైపు మ్యూజిక్ కాన్సర్ట్ లు నిర్వహిస్తూ ఎంతో బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే.అయితే అనిరుధ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తాను మ్యూజిక్ చేస్తున్న సినిమాలే కాకుండా పక్క మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసే ట్యూన్స్ కు కూడా గాత్రం అందిస్తారని తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ట్యూన్ చేసిన పాటలను పాడి తన గొంతుతో వాటిని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లిన అనిరుధ్ ఇప్పుడు మరో సాంగ్ పాడటానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది.టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో అనిరుధ్ ఓ సాంగ్ పాడనున్నట్టు సమాచారం. గత కొన్నాళ్లుగా ఈ సినిమాలో హీరో రామ్ ఓ సాంగ్ ను రాశారని వార్తలు రాగా, ఇప్పుడు పాటను అనిరుధ్ పాడటానికి ఒప్పుకున్నారని అంటున్నారు. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని, ఈ నెలాఖారు నాటికి ఆ స్పెషల్ సాంగ్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే వివేక్- మెర్విన్ మ్యూజిక్ లో పలు పాటలు పాడిన అనిరుధ్ ఇప్పుడు మరోసారి రామ్ సినిమా కోసం పాడనున్నారంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర హీరో పాత్రలో నటించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షఊటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339